www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

శుక్రవారం 21 -08- 2026
సంపుటి : 2 సంచిక : 114
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



2వ పేజీలో...

## తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది

**నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత**
**పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి**
**బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 20:** రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురు వారం మీడియాతో మాట్లాడుతూఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణాలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం దేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి

### రాజీవ్ జయంతి సందర్భంగా

# కాంగ్రెస్ నావాళి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 20:** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రవేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిరాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సర్భావనా వివస్ సందర్భంగా ఆయనను మోరీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సరానవా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని సింపొందించడం.. ఆధునిక, సమ్మళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా. భార్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.



### విమర్శనాత్మక వార్తలపై జర్నలిస్టులపై

## క్రిమినల్ కేసులు సరికాదు...



**న్యూఢిల్లీ,20:** ప్రభుత్వాన్ని విమర్శిస్తూ జర్నలిస్టులు వార్తలు లేదా కథనాలు రాశారనే కారణంతో వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛను గౌరవించాలని పేర్కొంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) కింద జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని దేశ అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. కేవలం ఒక జర్నలిస్టు రాసిన కథనం ప్రభుత్వంపై విమర్శగా కనిపించిందనే కారణంతో అతనిపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని వ్యాఖ్యానించింది.ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ్ తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలోని అధికారుల నియామకాల్లో కుల సమీకరణాలపై ఆయన రాసిన కథనం నేపథ్యంలో ఎఫ్ఐఆర్ నమోదైంది.ఈ పిటిషన్‌ను జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్.వీ.ఎన్. భట్టితో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పిస్తూ.. సంబంధిత కథనానికి సంబంధించి ఆయనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోరాదని ఉత్తర్వులు జారీ చేసింది.

### స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు

# కాంగ్రెస్ పై అమిత్ షా ఫైర్...

**1937 నిర్ణయం దేశ విభజనకు బీజం వేసిందన్న అమిత్ షా**
**ఆ నిర్ణయంతో ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చిందని విమర్శ**
**బంకించంద్రుడి రచనను కాంగ్రెస్ అవమానిస్తోందని షా ఆరోపణ**
**పూర్తి వందేమాతరంతో దేశ ఐక్యత బలోపేతమవుతుందన్న షా**




రాహుల్ నాయకత్వంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని విమర్శవందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937 లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు. 1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది.

### 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..

# ప్రజలకు పూర్తి భరోసా

2వ పేజీలో...

**కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమయ్యే వరకు అధికారుల పర్యవేక్షణ**
**ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు**
**22ఏ సమస్యను ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని పనిచేయాలి**
**అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం**



**హైదరాబాద్ 20:** 22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన



## తెలంగాణలో 22ఎ సెక్షన్‌దుర్వినియోగం

### రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ

**హైదరాబాద్,ఆగస్ట్ 20:** తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఅం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 220 జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 307 కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22 పై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు డు అని అని లేఖలో పేర్కొన్నారు.

### రూపురేఖలు మార్చే జహీరాబాద్ ప్రాజెక్ట్.. 2028 నాటికి పూర్తికి

# తెలంగాణ సర్కార్ ప్లాన్...



**2028 మార్చి నాటికి మౌలిక సదుపాయాల పూర్తికి ప్రణాళిక**
**మొదటి దశలో 3,245 ఎకరాల్లో పారిశ్రామిక నగరం నిర్మాణం**
**ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై ప్రధాన దృష్టి**
**హైదరాబాద్-నాగ్పూర్ ఇండస్ట్రియల్ కారిడార్లో లో భాగంగా అభివృద్ధి**

జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ద్వారా తయారీ రంగంలో సుమారు రూ.15,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని, తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2028 మార్చి నాటికి ఈ ప్రాజెక్టులో కీలకమైన



## రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు

## అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ 20:** రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీని మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూభారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు ఎన్నో అవకాశాలను కల్పించారు.కేవలం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలకమైన పాత్ర కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ. భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో ఆయన సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు ఎంతో కీలకమైనవి.అదేవిధంగా గ్రామీణ భారత అభివృద్ధికి రాజీవ్ గాంధీ గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు మరిన్ని అధికారాలు, నిధులు అందించడంతో పాటు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణలకు ఆయన ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రయత్నాలు స్థానిక సంస్థలకు ప్రజాస్వామ్య బలాన్ని చేకూర్చాయి.

### దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి..

## మన మధ్య బలమైన సహకారం అవసరం

**దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్**
**డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు**
**ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన**
**నీట్ రద్దు, డీలిమిటేషన్పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్**
**నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి**



డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకా రంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు.

2వ పేజీలో...

# 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం.. ప్రజలకు పూర్తి భరోసా

మొదటిపేజీ తరువాయి...

హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది. దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, గడచిన రెండు మూడు రోజుల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 22ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ''రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి" అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# స్వాతంత్య్ర సమరయోధులను అవమానిస్తున్నారు
# కాంగ్రెస్ పై అమిత్ షా ఫైర్

మొదటిపేజీ తరువాయి...

చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది" అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. "వందేమాతరం" అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్య్ర సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్య్రం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు. కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

# రూపురేఖలు మార్చే జహీరాబాద్ ప్రాజెక్ట్.. 2028 నాటికి పూర్తికి
# తెలంగాణ సర్కార్ ప్లాన్...

మొదటిపేజీ తరువాయి...

మౌలిక సదుపాయాలను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇటీవల వెల్లడించారు. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు సంస్థ (నిక్డిట్) సమావేశంలో తెలంగాణ సచివాలయం నుంచి వర్చువల్గా పాల్గొన్న మంత్రి ఈ వివరాలను తెలిపారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉండేలా జహీరాబాద్ పారిశ్రామిక నగరాన్ని తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. హైదరాబాద్-నాగ్పూర్ ఇండస్ట్రియల్ కారిడార్లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో మొదటి దశలో 3,246 ఎకరాల్లో జహీరాబాద్ స్మార్ట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం 17 గ్రామాల్లో 12,635 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ఇండస్ట్రియల్ నోడ్, జహీరాబాద్ పట్టణానికి 9 కిలోమీటర్ల దూరంలో ఉంది. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి సంస్థ (ఎన్ఐసీడీసీ) నివేదిక ప్రకారం, మొదటి దశలో రూ. 15,000 కోట్ల పెట్టుబడులు, 1,90,031 ఉద్యోగాల కల్పనను అంచనా చేశారు. ప్రాజెక్ట్ మాస్టర్ ప్లాన్ ప్రకారం.. సుమారు 1,939 ఎకరాలను పారిశ్రామిక అవసరాలకు, 55 ఎకరాలను లాజిస్టిక్స్ కోసం, 607 ఎకరాలను పచ్చదనం కోసం కేటాయించారు. మిగిలిన భూమినిరోడ్లు వాణి నివాస భవనాలు, ఇతర ప్రజా సౌకర్యాల కోసం వినియోగించనున్నారు. ఆటో మొబైల్స్, రవాణా పరికరాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, లోహాలు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలను ఇక్కడ ప్రధానంగా ప్రోత్సహించనున్నారు. జాతీయ రహదారి 65కి సమీపంలో ఉండటం పరిశ్రమలకు రవాణా సౌకర్యాన్ని పెంచనుంది. అదే స్మార్ట్ సిటీలో హ్యుందాయ్ గ్రూప్ రూ. 8,500 కోట్లతో గ్లోబల్ ఇన్నోవేషన్, రీసెర్చ్ సెంటర్ను ఏర్పాటు చేయనుందని శ్రీధర్ బాబు గత జూన్లో వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం ప్రకటించిన రూ. 15,000 కోట్ల పెట్టుబడులు, 2 లక్షల ఉద్యోగాలు కేవలం ప్రాజెక్ట్ లక్ష్యాలు మాత్రమేనని, ఇప్పటికే ఖరారైన ఒప్పందాలు కావనిఅధికారులు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'భారత్ ఉద్యోగక్ వికాస్ యోజన' (భవ్య) కింద రాష్ట్రంలోని నాలుగు పారిశ్రామిక పార్కులకు ఆర్థిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం మౌలిక వసతుల పనుల కోసం ఇంజనీరింగ్ ప్రొక్యూర్మెంట్, నిర్మాణ కాంట్రాక్టును జీవీపీఆర్-ఎస్ఆర్డర్ (జీవీ) సంస్థకు అప్పగించడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టుతో జహీరాబాద్ను ఒక ప్రధాన తయారీ కేంద్రంగా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

# తెలంగాణలో దోపిడీపాలన సాగుతోంది

మొదటిపేజీ తరువాయి...

సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, రందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూసే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండ్ పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో



అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాలని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలు చేసిందన్నారు. ఎవరి ఇళ్లు ఎప్పుడు నిషేధిత జాబితాలోకి వెళ్తుందో అని ప్రజలు భయపడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ ణ్ పేర్కొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా లో డీ-8 కెనాల్ పరిధిలో పర్యటించిన

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ జిల్లా ఆగస్టు 20:** బైక్‌పై తిరుగుతూ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలను స్వయంగా పరిశీలించిన మంత్రి తూడుకుర్తి నుంచి సాకర్‌పల్లి, ఏదుట్ల, గోపాలపేట, రేమద్దుల, సింగాయిపల్లి, తురకపల్లి, గోపులపురం కాల్వల పరిశీలన కాల్వల్లో నీటి ప్రవాహం, నీటి విడుదల, ఆయకట్టు పరిస్థితిపై అధికారులను ఆరా తీసిన మంత్రి ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు చేరుతున్న తీరును తెలుసుకున్న జూపల్లి ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలని సూచన అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశం నీటిని వృథా చేయకుండా అధిక విస్తీర్ణంలో పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచన కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశం నీరు వృథా కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి స్పష్టం



ఆయకట్టు చివరి భూములకు సైతం సక్రమంగా నీరు అందేలా చూడాలని అధికారులకు ఆదేశం

# టీబి ముక్త భారత్ పై స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ

**నిజామాబాద్ ఆగస్టు 20:** ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రత్యేక అధికారులకు టిబి ముక్తభారత్ అభియాన్ పై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ భవిష్ మిస్రా గారు, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు , పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ భవేష్ మిశ్రా మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పోషకాహార పారితోషము (డిబిటి) ను జనవరి నుండి జూన్ వరకు మంజూరైన నిధులను 100% పూర్తి చేయాలన్నారు, జిల్లాలో ఇప్పటివరకు కేవలం 47% మాత్రమే పూర్తి చేసినందున మిగతాది త్వరలోనే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా 126 క్షయ వ్యాధిగ్రస్తులకు ఆధార్ లింకు బ్యాంక్ అకౌంట్ లేనందు వల్ల డిబిటి తిరస్కరించడం జరిగింది కావున వారిని కూడా ఆధార్ లింక్ బ్యాంక్ అకౌంట్ లను చేయించి డిబిటి నీ ఇవ్వాలన్నారు.

అన్ని మండలాలలో ఉన్న ప్రత్యేక అధికారుల సహాయ సహకారాలతో స్వచ్ఛంద సేవా సంస్థలను మోటివేట్ చేస్తూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్లు ఇచ్చే లాగా చూడాలన్నారు. క్షయ వ్యాధిపై వివరణత్మకమైన సమాచారం కంటే క్షేత్రస్థాయిలో సాధించిన లక్ష్యం మరియు ఎదురైన అవరోధాలను దృష్టిలో ఉంచుకొని మిగతా లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజేశ్వరి గారు మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 975 క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ప్రతి మండలంలో ఉన్న స్పెషలాఫీసర్, ఐదుగురు ఎన్సిసి




వాలంటీర్లు మరియు ఐదుగురు మేరా యువభారత్ వాలంటీర్లతో కలిపిఆ మండలంలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తుల పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఒక క్షయ వ్యాధిగ్రస్తుడికి పోషకాహార కిట్టును ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. టీబీ ఎంబీఏ 1.0 2025లో జనవరి నుండి జూన్ వరకు 97% చికిత్స పూర్తయిందని అన్నారు. నిక్షయ్ పోర్టల్ ను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, నిక్షయ్ మిత్ర లో సైకో సోషల్ మిత్ర, న్యూట్రిషన్ సపోర్ట్ మిత్ర, డయాగ్నోసిస్ సపోర్ట్ మిత్ర గా నమోదు చేయాలన్నారు. ఆ తర్వాత క్షయ వ్యాధికి సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని పిపిటి ద్వారా డిటిసి ఓ డాక్టర్ దేవీ నాగేశ్వరి చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాయన్న, జడ్పీ సీఈవో సాయా గౌడ్, డి ఐ ఓ డాక్టర్ అశోక్, జిల్లా ఉప వైద్యాధికారి నిజాంబాద్ డివిజన్ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ నవ్య, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి..

# మన మధ్య బలమైన సహకారం అవసరం

మొదటిపేజీ తరువాయి...



దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ఆర్థిక కూటమిగా ఎదగాలి తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్లైన్లో మందుల విక్రయాలపై పంచుకుంటూ, నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్ర తీరంతో అభివృద్ధిదక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత అవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు. వీటీ, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ "డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరార జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

# మణుగూరులో సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఆకస్మిక తనిఖీలు

## బాలల సదనం, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన

**భద్రాద్రి జిల్లా ఆగస్టు 20:** భద్రాచలం సబ్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి మృణాల్ శ్రేష్ట గురువారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాలల సదనం, ఎంపీయూపీఎస్ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలల సదనాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వసతి, భోజనం, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, పరిశుభ్రత తదితర అంశాలపై వివరాలు సేకరించారు. ముఖ్యంగా మరుగుదొడ్ల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. బాలల సదనంలో అవసరమైన ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎలక్ట్రికల్ మరమ్మతులను వెంటనే చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, తహసీల్దార్ అద్దంకి. నరేష్‌లను ఆదేశించారు. విద్యార్థుల సౌకర్యార్థం డైనింగ్ టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ వివరాలను సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా వారు ఇష్టపడే ఆహారాన్ని



సాయంత్రం సమయంలో అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.


ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, తహసీల్దార్ అద్దంకి. నరేష్, బాలల సదనం వార్డెన్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

జననినాదం శుక్రవారం 21 ఆగష్టు 2026

# దళిత జర్నలిస్టుపై దౌర్జన్యం..!

- ధ్రువీకరణ పత్రాల జాప్యంపై ప్రశ్నించిన విశాలాంధ్ర రిపోర్టర్‌పై తహసీల్దార్, సిబ్బంది ప్రతాపం
- సెల్‌ఫోన్ బలవంతంగా లాక్కొని ఫొటోలు, వీడియోలు డిలీట్
- బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని
- సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలించాలని జర్నలిస్టుల డిమాండ్

**జననినాదం, కాగజ్ నగర్ 20:** కుమురంభీం జిల్లా కాగజ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో దళిత జర్నలిస్టుపై జరిగిన దౌర్జన్యం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. విధి నిర్వహణలో భాగంగా కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యాన్ని ప్రశ్నించిన విశాలాంధ్ర కొమురంభీం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఈర్ల సతీష్‌పై తహసీల్దార్, సిబ్బంది రెచ్చిపోయారు. ఆయన సెల్‌ఫోన్‌ను బలవంతంగా లాక్కొని, అందులోని ఫొటోలు, వీడియోలను తొలగించడం పట్ల జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. గురువారం మధ్యాహ్నం 3.30 నుంచి 4.10 గంటల మధ్య తహసీల్దార్ మధుకర్ ఛాంబర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. సర్టిఫికెట్ల జారీలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై సతీష్ నిలదీయగా.. ఆయన సామాజిక నేపథ్యం తెలిసినప్పటికీ ఎమ్మార్వో మధుకర్ కించపరిచేలా మాట్లాడారు. "నువ్వెవరు అక్రిడిటేషన్ విలేకరివా?" అంటూ ప్రశ్నిస్తూ, "మీతో ఏం అయితే చేసుకోండి" అంటూ అత్యంత నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని బాధితుడు వాపోయారు.




## సిబ్బంది బరితెగింపు..

ఎమ్మార్వో మధుకర్ ఆదేశాల మేరకే కార్యాలయ సిబ్బంది భయభ్రాంతులకు గురిచేశారని సతీష్ ఆరోపించారు. ఆర్డీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ గౌరవ్ మండల్, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది మల్లు భాయ్ తదితరులు కలిసి తన సెల్‌ఫోన్‌ను బలవంతంగా లాక్కున్నారని తెలిపారు. ఫొటోలు, వీడియోలు తీశాడన్న కక్షతో అందులోని సమాచారమంతా డిలీట్ చేశారని పేర్కొన్నారు. ఈ ఘటన జరిగిన సమయంలో సూర్య రిపోర్టర్ వెంకన్న, నినాదం రిపోర్టర్ రతన్ కూడా అక్కడే ఉన్నారని.. నిజాలు నిగ్గు తేల్చడానికి తహసీల్దార్ కార్యాలయ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించాలని డిమాండ్ చేశారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి: జర్నలిస్టుల ఆగ్రహంవిధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుపై దాడికి దిగడం, ఫోన్‌లోని డేటాను తొలగించడం క్షమించరాని నేరమని జర్నలిస్టు సంఘాలు మండిపడ్డాయి. దళిత జర్నలిస్టుపై కులపరమైన వ్యాఖ్యలు చేసి కించపరిచిన ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశాయి. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తహసీల్దార్ మధుకర్‌తో పాటు బాధ్యులైన సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

### గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సిర్పూర్(యు) ఎస్ఐ కొమరయ్య

**జననినాదం,సిర్పూర్(యు) 20:** డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను నాశనం చేస్తోందని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సిర్పూర్(యు) ఎస్ఐ కొమరయ్య అన్నారు. పంగిడి గ్రామంలో గురువారం 'డ్రగ్స్ రహిత తెలంగాణ--అందరి ధ్యేయం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో ఆరోగ్యంతో పాటు భవిష్యత్తు కూడా దెబ్బతింటుందని, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగేందర్‌బాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పత్తిలో పురుగులపై నిఘా పెట్టాలి

### ఏవో శేఖర్

**జననినాదం,సిర్పూర్(యు) 20:** పత్తి పంటను ఆశించే పురుగులు, తెగుళ్లపై రైతులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని ఏవో శేఖర్ అన్నారు. కాపస్ కాంతి పథకంలో భాగంగా గురువారం రఘునాపూర్ గ్రామంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిలో పురుగు, తెగుళ్లను తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కలుపు నివారణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, పురుగు మందుల పిచికారీలో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, అవసరానికి మించి మందులు వాడకుండా



సూచించిన మోతాదులోనే పిచికారీ చేయాలన్నారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### మంద గూడ సర్పంచ్ తుంరం గోపాల్

**జననినాదం,తిర్యాణి 20:** గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంద గూడ సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు తుంరం గోపాల్ అన్నారు. గురువారం మందగూడ, పంగిడి మాధర గ్రామపంచాయతీల సిబ్బంది కలిసి సబ్‌సెంటర్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలన్నారు. సబ్‌సెంటర్ల పరిసరాల్లో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రమైన



వాతావరణం ఉంటే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు ప్రజలు కూడా పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంగిడి మాధర సర్పంచ్ రాధ, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నాభావు సాఠే ఆశయాలు స్ఫూర్తిదాయకం

### మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌రావు ... ఉషేగావ్‌లో 105వ జయంతి వేడుకలు

**జననినాదం,జైనూర్ 20:** అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు డా. అన్నాభావు సాఠే ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌రావు అన్నారు. మండలంలోని ఉసేగం గ్రామంలో గురువారం అన్నాభావు సాఠే 105వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను సాఠే తన రచనలు, కళారూపాల ద్వారా సమాజం ముందుకు తీసుకొచ్చారని, సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సాఠే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు సమాజంలో సోదరభావాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో మంగ్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు మవలె దత్త, సర్పంచులు అనసూయ అర్జున్, భుజంగరావు, అజ్జు లాలా, అజీమ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

# రైతులకు ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో వసతి

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 20:** ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. గురువారంజిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ ఆర్డీవో చెన్నూరి కిష్టయ్యతో కలిసి పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, తూనికలు-కొలతలు, సెర్ప్ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో సుమారు 23,934 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దిగుబడికి అనుగుణంగా అవసరమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే గుర్తించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తైన ప్రాంతాల్లో, వాహనాల రాకపోకలకు అనుకూలంగా ఉండే ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో గోనె సంచులు, తూకం యంత్రాలు, తేమ కొలిచే



యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లు, టార్పాలిన్ కవర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీటికి సంబంధించి అవసరమైన ఇండెంట్‌ను ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో విక్రయించుకునేలా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, జిల్లా మేనేజర్ రజిత, మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, సహాయ పౌరసరఫరాల అధికారి సాదిక్ హుస్సేన్‌తో పాటు ఐకేపీ, సహకార, తూనికలు-కొలతల శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మారుమూల గ్రామాల సమస్యలు

# పరిష్కరించాలని పీవోకు వినతి

**జననినాదం,తిర్యాణి 20:** మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో నెలకొన్న రహదారులు, వైద్యం, విద్య సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ లు గురువారం ఐటీడీఏ పీవో మకరంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాలకు రహదారులు దెబ్బతినడంతో విద్యార్థులు, రైతులు, కూలీలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం ఆసుపత్రులకు వెళ్లే సమయంలో వాహనాలు సకాలంలో అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మంగి కోలాంగూడ కి చెందిన పీవీటీజీ కుటుంబానికి చెందిన ఆత్రం హిందూ కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారని పీవో దృష్టికి తీసుకెళ్లారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు



సహకరించాలని కోరారు. స్పందించిన పీవో ఆదిలాబాద్ రిమ్స్‌లో మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధితోపాటు వైద్య, విద్య సౌకర్యాలు మెరుగుపర్చాలని సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో మంగి సర్పంచ్ వినోద్, ములకలమంద సర్పంచ్ హనుమంత్, గిన్నెధరి సర్పంచ్ నరేష్, కౌటగాం సర్పంచ్ మంజుల మధుకర్, గోపేరా సర్పంచ్ దేవుబాయి కాశీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# షీ టీం నిత్యం నిఘా

కమాన్ పూర్ ఆగస్టు 20:రామగుండం సి. పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య లావణ్య ఆధ్వర్యంలో పెద్దపెల్లి షీ టీమ్ వారు, ఎన్ టి పి సి, సుభాష్ నగర్ లొని ఎంపీపీ ఎస్ స్కూల్, విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, గుడ్ టచ్ బాడ్ టచ్, గురించి విద్యార్థులు తెలియని వారి పట్ల ఎలా ఉండాలి, పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామావలి గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు , అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని, అలాగే ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ, మహిళలకు ప్రయాణ సమయం లొ ట్రావెలింగ్ సేఫ్టీ అప్ టిబి-సేఫ్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ హెడ్ మాస్టర్ మేడం శారద, ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు, సురేష్ , మౌనిక పాల్గొన్నారు.

